TELANGANA STATE COMMISSION
FOR BACKWARD CLASSES
# 6-2-915, 4th Floor, Rear Block,
Hyderabad Metro Water Works,
Khairatabad, Hyderabad - 500 004.

Phones : 040-2339 5675 / 76 / 79
Mobile : 8331966987
E-mail : tsc-bcs@telangana.gov.in
tscbcs2014@gmail.com
bsramulu@gmail.com

**B.S. RAMULU**
**CHAIRMAN**

పత్రికా ప్రకటన

తేది: 04-10-2018

# సర్దార్ గౌతు లచ్చన్న అనుచరుడు
# బీసీల పెన్నిధి ఉయ్యూరు కృష్ణమూర్తి మృతి తీరని లోటు

**- బీసీ కమిషన్ ఛైర్మన్ బి.ఎస్.రాములు, అంబటి సురేందర్ రాజు, వేణుగోపాల్ సంతాపం**

బీసీల పెన్నిధి ఉయ్యూరు కృష్ణమూర్తి ఆకస్మిక మరణం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల బీసీ సమాజానికి తీరని లోటు. ఆయన యోగ, ప్రజల ఆరోగ్యం, సమాజ ఆరోగ్యం, బీసీల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేశారు. 1, జూన్ 1942లో గుంటూరులోని అద్దెంకివారి పాలెంలో జన్మించి 1963లో హిందు కాలేజీలో బి.ఎ చేసి, అగ్రా యూనివర్సిటీలో 1965 అర్థశాస్త్రంలో ఎమ్.ఎ. పట్టాతో పాటు, యోగలో ప్రత్యేక శిక్షణ పొంది, యోగ మాస్టర్‌గా పనిచేశారు. టీవీలో పత్రికల్లో యోగాసానాల గురించి ప్రదర్శనలు ఇచ్చారు. వ్యాసాలు రాశారు. తన జీవితమంతా సామాజిక చైతన్యంతో బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉయ్యూరు కృష్ణమూర్తి 23, సెప్టెంబర్ 2018న అనారోగ్యంతో మరణించడం బీసీ సమాజ వర్గాలకు తీరని లోటు.

వీరిని సంస్మరిస్తూ...బీసీ కమిషన్ ఛైర్మన్ బి.ఎస్.రాములు, సీనియర్ జర్నలిస్టులు అంబటి సురేందర్ రాజు, వేణుగోపాల్, కృష్ణమూర్తిగారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించారు.

ఉయ్యూరు కృష్ణమూర్తి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజరుగా పనిచేస్తూ, స్టాఫ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. సర్దార్ గౌతు లచ్చనతో కలిసి బీసీల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారు. కౌండిన్య సేవా సమితి స్థాపించి మహాత్మా జ్యోతిభాపూలే, సాహు మహారాజ్, నారాయణగురు వంటి వారి జీవిత పరిచయాలను పుస్తకాలుగా వెలువరించి విస్తృతంగా ప్రజలలో చైతన్యం కలిగించారు.

విద్యా రంగంలో విజయనగర విద్యా సమితి స్థాపించి, కార్యదర్శిగా 13ఏళ్ల పాటు ఎయిడెడ్ కళాశాలలు నిర్వహించారు. మెహిదీపట్నంలోని విజయలక్ష్మీ హై స్కూల్ వ్యవస్థాపక కార్యదర్శిగా పదేళ్లు పనిచేసి మన్ననలను అందుకున్నారు.

జస్టిస్ బి.ఎస్.ఎ.స్వామి గారి నేతృత్వంలో వెలువడిన 'మన పత్రిక' వారపత్రికకు సంపాదకులుగా సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. గౌడ ఆఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులుగా కృషి చేశారు.

ఉయ్యూరు కృష్ణమూర్తి జీవితం యువతరానికి ఆదర్శం అని బి.ఎస్.రాములు, అంబటి సురేందర్ రాజు, వేణుగోపాల్ నివాళులర్పించారు.

R. Gopalkishn
ఆర్. గోపాల కృష్ణ
పి.ఎ. & పి.ఆర్.ఓ
Cell: 8247770900